



# అక్షర రేఖ
తెలుగు దినపత్రిక
Simultaneously Published from Adilabad
RNI NO. TELTEL /2012/44706

శుక్రవారం 15 ఆగస్టు 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8

# కన్నీటి వరద



- 220 మంది గల్లంతు
- కశ్మీర్‌లోని కిష్టవాడ్‌లో గంటపాటు క్లౌడ్ బరస్ట్
- చోసితీ గ్రామాన్ని ముంచెత్తిన భారీ వరద
- విరిగిపడిన కొండచరియలు.. ధ్వంసమైన ఇళ్లు, దుకాణాలు
- బాధితుల్లో మచైల్ మాత భక్తులు, ప్రజలు
- 167 మందిని రక్షించిన సహాయక బృందాలు
- ఎటు చూసినా హృదయవిదారక దృశ్యాలు..

**జమ్మూ**

జమ్మూకశ్మీర్‌లోని కిష్టవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా గురువారం చోసితీ గ్రామాన్ని భారీ వరద ముంచెత్తింది. ఈ ఘటనలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు సహా ఏకంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 220 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వారిలో 38 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో వాహనాలపై ప్రయాణించగలిగే చిట్టచివరి గ్రామం చోసితీ. జిల్లా కేంద్రానికి - మిగతా 2లో



## 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

- ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారు?.. కారణాలు చెప్పండి
- బిహార్‌లో జాబితా నుంచి తొలగించిన ఓటర్ల విషయంలో ఈసీకి సుప్రీం ఆదేశం
- 19వ తేదీలోగా ఈసీ వెబ్‌సైట్లలో ప్రచురించాలి
- బ్లాక్‌డెవలప్‌మెంట్/పంచాయతీ ఆఫీసుల్లోనూ నోటీసుబోర్డుపై ఆ జాబితాను అతికించాలి
- మళ్లీ దరఖాస్తు చేసుకునేవారు సమర్పించే పత్రాల్లో ఒకటిగా ఆధార్‌నూ పరిగణించాలి

## 50 అంతస్తుల్లో ‘ఏక్తా మాల్’!

- రాయదుర్గంలో 1500 కోట్లతో నిర్మాణం
- 6 అంతస్తులతో నిర్మాణానికి పనులు
- దాన్ని 50 అంతస్తులకు పెంచాలని సీఎం నిర్ణయం
- ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం!




**హైదరాబాద్**

దేశీయ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయాలన్న లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అన్ని రాష్ట్రాల్లో ‘ఏక్తా మాల్’ పేరుతో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాల్లో పీఎం ఏక్తామాల్ భవనాలను నిర్మించనున్నారు. ఈ భవనాల నిర్మాణాలకు కేంద్రం ఇప్పటికే రూ.5 వేల కోట్లు కేటాయించింది. ఈ పథకంలో భాగంగా హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో భవనాన్ని నిర్మించనున్నారు. రాయదుర్గం ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ‘ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ)’ పక్కన ఈ - మిగతా 2లో



## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం


- ఆపరేషన్ సిందూర్ ఆ విధంగానే చరిత్రలో నిలిచిపోతుంది
- స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ముర్ము
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు

- పాక్‌కు భారత్ హెచ్చరిక
- “భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు
- పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ వినిపిస్తోంది

# మళ్లీ తెరపైకి జిల్లాల విభజన!



**జిల్లాల విభజనపై విన్పిస్తున్న భిన్న వాదనలు**

**జిల్లాల్లో చేర్పులు, మార్పులకు డిసెంబర్ 31 డెడ్‌లైన్**

- ప్రస్తుతం ఉన్నవాటిని యథాతథంగా కొనసాగించటమా?
- ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలోకి వచ్చేలా చేయడమా?
- ప్రస్తుతం పలు నియోజకవర్గాలు మూడు జిల్లాల్లో ఉన్న వైనం
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి..
- మార్పులు లేకపోతే ప్రస్తుత జిల్లాల ఆధారంగానే జనాభా లెక్కలు, పునర్విభజన

**హైదరాబాద్**

ఓ వైపు ముంచుకొస్తున్న జనాభా లెక్కల ప్రారంభ గడువు.. అది పూర్తి కాగానే శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన.. ఈ నేపథ్యంలో కొత్త జిల్లాల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న జిల్లాల భౌగోళిక సరిహద్దుల్లో చేర్పులు మార్పులు చర్చనీయాంశమవుతున్నాయి. మార్పులు, చేర్పులు అవసరమైతే ఈ ఏడాది డిసెంబర్ 31లోగా మొత్తం ప్రక్రియను ముగించాలంటూ కేంద్ర ప్రభుత్వం గడువు పెట్టగా..దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న అంశం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో 2016 – 19లలో ఏర్పాటైన కొత్త జిల్లాల కూర్పుపై భిన్నవాదనలు వినిపిస్తుండటంతో ప్రస్తుతం ఉన్నవాటిని యథాతథంగా కొనసాగించటమా? లేక ఒక శాసనసభ నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలోకి వచ్చే విధంగా మార్పులు చేర్పులు చేయటమా? అన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఇప్పటివరకు ఏమీ తేల్చలేకపోతోంది. ఒక వేళ జిల్లాలను యథాతథంగా ఉంచి జనాభా - మిగతా 2లో



## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

- 17 నుంచి ఓటర్ అధికార్ యాత్ర
- సెప్టెంబరు 1న పట్నా గాంధీ మైదానంలో ముగింపు
- ‘ఓటు చౌర్యం’ అనే నీచ పదాన్ని వాడొద్దు: ఈసీఐ
- నైరాశ్యంలో రాహుల్ గాంధీ: రవిశంకర్ ప్రసాద్

## బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించండి



- బీజేపీ శ్రేణులను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్రానికి రానున్న 7 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

## భారీ వర్షాలు.. వణుకుతున్న భాగ్యనగరం

- తెలంగాణలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్..
- మిర్యాలగూడ-సూర్యాపేట మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- వేములపల్లి మం. లక్ష్మీదేవిగూడెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇరువైపుల కూలిన సైడ్ వాల్
- అడ్డాకుల మండలంలో తిమ్మక్కవాగు ఉధృతికి నిలిచిన రాకపోకలు

**హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు - మిగతా 2లో



# ద్వంసలాపూరం అగ్రహారం రైల్వే గేటు

**అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి**
**షేక్ జానీమీయా సిపిఐ నగర కార్యదర్శి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ఖమ్మంఅగ్రహారం రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజల రాకపోకలకు అవుకు కల్పించాలని సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి షేక్ జానీమీయా, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి వరద నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం నగర సమితి ఆధ్వర్యంలో సంపూర్తిగా ఉన్న అగ్రహారం నినాదాలు చేస్తూ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో అన్ని రైల్వే స్టేషన్లు ఆధునీకరణ చేస్తుంది కానీ అనేక సంవత్సరాలుగా ఖమ్మం నుండి ముస్తాఫానగర్ మీదుగా అగ్రహారం ద్వంసలాపూరం రైల్వే గేటు ద్వారా బోనకల్ విజయవాడకు రాకపోకలు కొనసాగాయని ఇప్పుడు ఆ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించడం వలన వాహన దారులు, పాదచారులు దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆర్భాటంగా అండర్ బ్రిడ్జి పనులు మొదలు పెట్టింది కానీ అట్టి అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని లేదంటే సిపిఐ పార్టీ ఆద్వర్యంలో రైల్వే జిఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, యానాల సాంబశివారెడ్డి, జిల్లా సమితి సభ్యులు మాల కొండయ్య, మాడుగుల నాగేశ్వరరావు, షేక్.యాకుబూ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం... అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** మనిషి ప్రాణాలను కాపాడే గొప్ప సేవ రక్తదానం అనే భావంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారు

ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరం ఉన్న తల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరూ రక్తం కోసం ఇబ్బందులు పడరని చెప్పారు అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్ రే యూనిట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ దక్షప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుండపోత వర్షం లో చాటుకున్న కులాభిమానం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ది 13/8/2025 నలి ఖమ్మం నగరంలోని రాయల్ ఓక్ ఫంక్షన్ హాల్ లో శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో డిజిపి పూర్ణచంద్ర రావు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాలివాహన వెల్ఫే ట్రస్ట్ సేవా కార్యక్రమాలు తెలుసుకొని ట్రస్ట్ సభ్యులని అభినందించారు నూతనంగా ఏర్పడిన శ్రీదక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు కార్యక్రమాలు నిర్వహించిన టీమ్ సభ్యులను అభినందిస్తూ కుల ఐక్యతతో రాజకీయ రంగంలో ముందుండి జనాభా ప్రాతిపదికన మనకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కుల నాయకులందరికీ ప్రసంగాలు మరియు వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో.లి సొసైటీ మరియు వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు మహిళలు లాయర్లు కుల సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. జై శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జై శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా 40 ఇండ్ల కేటాయింపు పూర్తి**
**పింజర మడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఖనిలో ప్రకృతి చికిత్స శిబిరం





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వతంత్ర చౌక్ సిగ్మా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రకృతి వైద్య చికిత్స శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ ప్రారంభించారు ఈరోజు నుండి 19వ తేదీ వరకు ప్రకృతి వైద్య చికిత్స శిబిరం అందుబాటులో ఉంటుందని, రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థాన్ వైద్య బృందం ం డాక్టర్ డీకే వైష్ణవ్, టిహెచ్ ఆకాష్ శర్మ, పిహెచ్ విష్ణు లాండ్యే ం రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన వారికి దీర్ఘకాలిక వ్యాధులపై ఉచిత చికిత్స అందిస్తున్నారు అని తెలిపారు. మోకాళ్ళ, నడుము, తల-మెడ, కీళ్లు నొప్పులు, అధిక బరువు, థైరాయిడ్, వెరికోస్, మధుమేహం, పక్షవాతం వంటి 100కు పైగా సమస్యలకు మందులు లేకుండా నివారణ పొందవచ్చని తెలిపారు.

# టిడిపి విజయం పట్ల ఇల్లందు టిడిపి నేతల సంబరాలు

**14 ఫోటో రైట్ అప్ 1:**
**మాట్లాడుతున్న ముద్రగడ వంశీ**



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 14 అక్షర రేఖ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో పులివెందుల తో పాటు,ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని ముఖ్యంగా పులివెందులలో 30 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న వైఎస్ కుటుంబ అరాచకానికి కూటమి ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటును వినియోగించుకొని భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించారని ఇది చంద్రబాబు నిబద్ధత కూడిన పాలన కు నిదర్శనం అన్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ మరింత ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువ నేత, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ, ఇటు తెలంగాణలోని మంచి విజయాన్ని సాధిస్తుందన్నారు. తెలంగాణలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రాంతాల్లో తమ సత్తాను చాటుతోందని వంశీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాలమలు బాలకృష్ణ దశావత్ శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, మైపా బాలరాజు,అయ్యోరి నాగరాజు, కంది రవి, దగుల లింగయ్య,వేమూరి సల్మాన్ రాజ్, దాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, గోగేలా రాజేష్, ముక్కు శ్రీవెద్,వాసం వినీత్, చిటికెల క్రాంతి, చిన్నా తదితరులు హర్షాన్ని వ్యక్తం చేశారు

## సాంఘిక సంక్షేమ గురుకులంలో వసతులు మెరుగుపరచాలి.



**జగిత్యాల జిల్లా ఆగస్టు14 అక్షర రేఖ న్యూస్** ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల పాఠశాల హాస్టళ్లలో నాణ్యమైన వసతులు, నాణ్యమైన భోజనం కల్పన గురించి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ తమరితో చేయి మనవి ఏమనగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించని కారణంగా, పరిశుభ్రత పాటించని కారణంగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుంది. అలాగే వర్ష కాలంలో మెరుగైన వసతి కి నోచుకోని కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. గురుకులాల్లో(లక్ష్మీపూర్,పెద్దా పూర్,ధర్మపురి,జగిత్యాల, మల్యాల...) ఫుడ్ పాయిజన్ లు నిత్యకృత్యంగా మారుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడేందుకు నివారణ చర్యలు తీసుకోవాలని తమరిని కోరుతున్నాము. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న అధికారులు నిమ్మకు నిరీక్షణ నిర్వహిస్తున్నారు అని కలెక్టర్ గారిని కోరారు ఇకనైనా ఆర్ సి ఓ లు, డీఈవోలు మొద్దు నిద్ర వేడి విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని నివారణ చర్యలు తీసుకుని వసతులను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్,మనోజ్ జస్వంత్ కార్తీక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.హేమావతి.



**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 14, సిద్ధిపేట ప్రతినిధి.** 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాణ కోసం జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథికి, ఇతర విఐపి లకు, అధికారులకు, మీడియా వారికి, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, జాతీయ సమైక్యత ప్రతిబింబించేలా నిర్వహించాలని సూచించారు. ముందస్తు నిర్దేశించిన సమయం ప్రకారం పోలీస్ పెరేడ్, ముఖ్య అతిథి ప్రసంగం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రశంస పత్రాల ప్రధానం తదితరుల అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేజి డెకరేషన్, సౌండ్ సిస్టం ఏర్పాటు, వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ ఇతర అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో మూడో రోజు ఆర్జీ-1 అధికారుల నిరసన



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి: జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14.** అధికారుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఆర్జీ-1 జిఎం కార్యాలయంలో ఈ రోజు అన్ని విభాగాల అధికారులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. బిఈసి ఆదేశాల ప్రకారం రెండవ రోజు నుండి కొనసాగుతున్న ఈ ఆందోళనను, పిఆర్పి సాధించే వరకు నిరంతరంగా కొనసాగించాలని నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జి ధరించడం, రిలే నిరాహార దీక్ష, వర్క్ టు రూల్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రతిరోజు ఒక్కో ఏరియాలో నిరసన చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.ఏ.ఐ -బి.ఈ.సి నేతలు పొనుగోటి శ్రీనివాస్ బి.ఈ.సి వైస్ ప్రెసిడెంట్, మల్లేశం ఏరియా ప్రెసిడెంట్, పెరుమాల శ్రీనివాస్, డా. విష్ణు, కోలా మల్లేష్, రమేష్, దామోదర్, క్రాంతి కుమార్, డి. బైద్య జిఎం క్వాలిటీ తో పాటు అన్ని గనులు మరియు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 14, సిద్దిపేట ప్రతినిధి.** దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజల సంరక్షణ కోసం భారత పౌరులు పూర్తి బాధ్యతతో నడుం బిగించాల్సిన తరుణం మహోన్నతమైన భారతదేశ ప్రజలందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తు భావితరాల ప్రజల సంరక్షణ కోసం అనేక విధాలుగా రక్షణ విభాగంలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రపంచ దేశాలకు దీటుగా మెరుగవుతున్న, దేశంలో చొరబడ్డ వివిధ దేశాల ప్రజల వల్ల దేశ శాంతిభద్రతకు భంగం కలిగే అవకాశం ఉందన్న, దేశ ప్రజలందరూ ప్రతి పౌరుడు దేశభక్తితో, పూర్తి బాధ్యతతో దేశం కోసం ధర్మం కోసం భవిష్యత్తు భావితరాల ప్రజల శ్రేయస్సుకై నడుంబిగించాల్సిన సమయం ఇది.దేశంలో ఎక్కడ ఎటువంటి దుష్పరిణామాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సమాజ స్పృహతో సమాజసేవకై నిరంతరం ఉండాలని.దేశంలో నలుమూలల ఉన్నటువంటి స్లీపర్సెల్స్ సెల్స్ వారు ఎటువంటి అవాంఛనీయ అసంఘటితమైన భద్రత విఘాతం కలిగించే చేయకుండా వారిపై నిఘ ఉండాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తూ వారిపై చట్టపరి చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అలాగే ఉన్నత స్థాయి పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా సంఘటితంగా దేశ భద్రత కోసం ఐక్యతంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. వివిధ సంఘాల సంఘసంస్కర్తలు డాక్టర్ కోత్వాల్ దయానంద్ మరియు డాక్టర్ పెంటమ్ స్వామి

# ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మలదప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. లిఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.లరి

## అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లా ప్రజలకు సూచించారు.



**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 14, సిద్ధిపేట ప్రతినిధి.** గురువారం రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి అధిక వర్షాల వలన ప్రజల ప్రాణ మరియు ఆస్తి నష్టం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికార యంత్రాంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సంబంధించిన అంశాలపై చర్చించి ఆదేశాలు తగు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు రోజులు ఆకస్మికంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడానికైనా సిద్ధంగా ఉందని, జిల్లా అధికారి యంత్రాంగం అప్రయత్నం ఉండాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారని తెలిపారు. కావున కావున భారత వాతావరణ శాఖ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని ప్రజలు రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషికి సహకరించాలని అన్నారు. అధికారులు ఎవరికీ సెలవులను మంజూరు చేయడం లేదని అన్ని స్థాయిల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 29 నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని సడన్ గా భారీ వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాలలోకి నీరు చేరే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమీప సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని ముఖ్యంగా రెవెన్యూ పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసే రిలీఫ్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోరాదని, లో లెవెల్ కాజ్వేలు, వంతెనల పైనుండి వరద నీరు ప్రవహించే సమయంలో ఎట్టి పరిస్థితులను కూడా ప్రజలు మరియు వాహనాలు దాటరాదని సూచించారు. ప్రజలు దెబ్బతిన్న, పాడుబడ్డ ఇళ్లలో ఉండరాదని, ఎప్పుడు నీటి ప్రవాహం పెరుగుతదో తెలియదు కాబట్టి మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి వాగులలోకి చెరువుల్లోకి వెళ్లారని సూచించారు, పశువుల కాపర్లు, రైతులు వాగులు గొర్రెలు చెరువుల సమీపంలో మేకలు, గొర్రెలు, పశువులను మేపరాదని, పిల్లలు ఈతలు కొట్టడానికి వాగులు, వంకలకు పంపరాదని, ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసే జెండాఫోల్ లను( ఫోల్ లను ఇనుప రాడ్లతో చేస్తారు కాబట్టి) అమర్చేటప్పుడు సమీపంలో గల విద్యుత్ లైన్లను చూసి జాగ్రత్తగా అమర్చాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్ 08457-230000 ను సంప్రదించాలని, మండల స్థాయి అధికారుల నేతృత్వంలో మండలంలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల వలన నేలలు చిత్తడిగా ఉంటాయని ప్రజలు పరిసరాల తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్ అబ్దుల్ హమీద్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి

- వై విక్రమ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారిపై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్ నిర్వాసితులు పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని, వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని, అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు, వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లీనిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వీరభద్రం, హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, శివా తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు ఉదయాన్నే పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది.




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 14, సిద్దిపేట ప్రతినిధి.** పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. వార్డులోని హనుమాన్ దేవాలయం పక్కన ఉన్నటువంటి భవనం శిధిలావస్థకు చేరడం గమనించి వెంటనే వారు ఖాళీ చేసేలా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నీరు లీకేజీ అవడం గమనించి వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. హనుమాన్ దేవాలయం పక్కన ఉన్నటువంటి మురికి కాలువపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని పృథ్వీగారిని ఆదేశించారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో మురికి కాలువలో ఇంట్లో వెలువడినటువంటి వ్యర్థాలు అన్నం ,కూరగాయలు ఉండడం గమనించి ఇట్టి వ్యర్థాలను వేసిన వారికి జరిమాన విధించాలని ఆదేశించారు. వార్డులో ఉన్నటువంటి అపార్ట్మెంట్ వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే పరిసరాల్లో ఉన్నటువంటి సీసీ కెమెరాల ద్వారా చెత్త వేసిన వారిని గుర్తించి వారికి మరోసారి చెత్త వేయకుండా అవగాహన కల్పించి ఎన్ఫోర్స్మెంట్ బృందం వారిచే జరిమానా విధింపజేయాలన్నారు. సిబ్బంది చెత్త వాహనం వెంట ఇంటింటికి తిరుగుతున్న సమయంలో చెత్త ఇవ్వని వారి వివరాలను సేకరించాలని ఎవరైతే చెత్తను ఉదయాన్నే మున్సిపల్ వారి చెత్త వాహనానికి అందించరో వారిని గుర్తించాలని ఆదేశించారు. వార్డులో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ చుట్టు ప్రహరీ గోడ నిర్మించి వార్డు ఆఫీస్ కొరకై వినియోగించాలన్నారు. వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత పాటించాలని లబ్ధిదారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యొక్క చాంబర్లను రోడ్డు లెవెల్ లో ఉండేలా ఎత్తును పెంచాలన్నారు. మురికి కాలువలో రాళ్లు, సిల్టు ఉండడం గమనించి వెంటనే తొలగించాలని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. వార్డు ఆఫీసర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు వార్డులో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నేడు సిద్దిపేట పట్టణంలోని అన్ని వార్డులలో వనమహోత్సవం కార్యక్రమంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. 20 వ వార్డులో కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు పూల మొక్కలను మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పట్టణంలో అమృత్ 2.0 ద్వారా ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద నిర్మిస్తున్నటువంటి నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సిద్దిపేట పట్టణానికి వాతావరణ శాఖ వారు ఆరెంజ్ అలర్ట్ తెలిపిన నేపథ్యంలో వార్డు ఆఫీసర్లు ఎవరు కూడా హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్ళవద్దని వార్డులో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో రియాజుద్దీన్ (కౌన్సిలర్), పృథ్వి గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు ముఖ్యమంత్రి చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమం కోసం సభాప్రాంగణం,వసతులు, భద్రతా చర్యలు, ప్రజా సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## రాబోయే 72 గంటలలో భారీ వర్షాలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ ఐ నాగరాజు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** కూసుమంచి రాబోయే రెండు మూడు రోజుల భారీ వర్ష సూచన దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కింది సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ నాగరాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల భద్రత దృశ్య 24 గంటలు అధికారులు, మా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పొంగిపొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను.ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో మన పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ , వ్యవసాయం , గ్రామీణాభివృద్ధి , పశుసంవర్ధక , ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి అని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో డయల్ 100 ( లేదా ) పోలీస్ కంట్రోల్ రూమ్ ( లేదా ) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## జై గణేశ భక్తి సమితి ప్రత్యేక సమావేశం



**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 14, సిద్దిపేట ప్రతినిధి.** జై గణేశ భక్తి సమితి గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ వారి ఇంటికి మర్యాదపూర్వకంగా వెళ్లడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కే.ఎస్ ఆనంద కాణిపాక ప్రసాదము మరియు స్వామివారి ఫోటో, కుంకుమ వారికి ఇవ్వడం జరిగింది అలాగే గౌరవ అధ్యక్షులు కి శాలువాతో సత్కరించడం జరిగింది. ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ చైర్మన్ ని శాలువాతో సత్కరించడం జరిగింది మరియు జైన్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయర్ విజయ రంగ రావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్వేతా రెడ్డి, రాష్ట కార్యదర్శి బి జ్యోతి,జాతీయ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏ జైన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఛైర్మెన్ కె ఎస్ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి

ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలి

జి డి కె వన్ టౌన్ పీ ఎస్ తనిఖీ

రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి: జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14.** వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ జి డి కె వన్ టౌన్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేశారు. రిసెప్షన్ సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు, మిస్సింగ్ కేసులు తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. శాఖపరమైన సమస్యలను కూడా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీ.పి మాట్లాడుతూ పోలీస్ అధికారులు క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం, విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత, ప్రజల నమ్మకాన్ని పొందేందుకు, పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, మర్యాద, తక్షణ స్పందనతో విధులు నిర్వర్తించాలని సి.పి సూచనలు చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరును సీపీ అభినందించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న సీపీకి స్టేషన్ సిబ్బంది పూలమొక్కలతో స్వాగతం పలికారు, స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో భారీ "తిరంగా యాత్ర"

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 14(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలల్లో భాగంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు భారతీయ జనతాపార్టీ మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ గారి ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలో "తిరంగా యాత్ర" ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు రావడం జరిగింది. ఈ తిరంగా యాత్రలో 300 మీటర్ల జాతీయ జెండాతో మెదక్ పట్టణంలో బిజెపి నాయకులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి తిరంగా యాత్రను నిర్వహించడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అదేవిధంగా మెదక్ జిల్లాలో ప్రతి గ్రామ గ్రామాన ప్రతి భారతీయ పౌరుడు తమ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మరియు చోళ రామ్ చరణ్ యాదవ్ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ రాష్ట్ర మాజీ కౌన్సిల్ మేంబర్ సుభాష్ గౌడ్ ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్యేన్



రెడ్డి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మకన్న రాజేందర్, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు ఈర్ల రంజిత్ రెడ్డి, అశోక్ సాదుల, మల్లిక,మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ అసెంబ్లీ కన్వీనర్ ఏక్కల దేవి మధుసూదన్ జిల్లా నాయకులు లోకేష్ మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వెలుముల సిద్ధిరాములు శేఖర్ మాజీ మండలాధ్యక్షుడు మెదక్ జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు గడ్డం కవితా రెడ్డి,సంగీత, మౌనిక మెదక్ మండల అధ్యక్షురాలు వీణ పాపన్నపేట మండల అధ్యక్షులు సంతోచారి హవేలీఘన్పూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రామయంపేట టౌన్ అధ్యక్షుడు అవినాష్ నర్సాపూర్ మండల్ బిజెపి అధ్యక్షులు నీలి నాగేష్ మండల ఉపాధ్యక్షు సంజీవరెడ్డి గారు రామంపేట మాజీ టౌన్



ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ మెదక్ కౌన్సిల్ మేంబర్ బక్కవారి శివ మెదక్ టౌన్ మాజీ ప్రధాన కార్యదర్శి సుంకోజి రాజు జిల్లా నాయకులు అల్లం మధు ముక్కా సుధాకర్ మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ మరియు బానప్ప గారి సుధాకర్ రెడ్డి,జిల్లా నాయకులు ఆకుల రమేష్ చింతల శేఖర్ చిరంజీవి, సత్యనారాయణ గౌడ్, బీజేవైఎం నాయకులు అర్వంద్ వాల్దాస్, శ్యామ్ గౌడ్ మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శివ,బిజెపి నాయకులు భాను బబ్లు సన్నీ, సాయి పృద్వి బొల్లారం సాయి సంతోష్ మెదక్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆకుల రాము హవేలీఘన్పూర్ మండలం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ విష్ణువర్ధన్ పోచయ్య అంకం రమేష్ అంకం శ్రీను సాయి దినేష్ అనిల్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.లి

## ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి(అక్షర రేఖ)ఆగస్టు:14** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి పనులను తుంగతుర్తి రవి పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం మాన్సూన్ సీజన్‌లో వరదలు, నీటి నిల్వలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి చేపట్టిన ఎస్ ఎన్ డి పి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు.పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే పీర్జాదిగూడ ప్రజలు వరద సమస్యల నుండి విముక్తి పొందుతారని అన్నారు. దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ కి, ఎస్ ఎన్ డి పి అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

## వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ రేపటి పర్యటన వివరాలు

వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ రేపు, శుక్రవారం, ఆగష్టు 15, 2025.

పర్యటన వివరాలు:



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ఉదయం 8:30 గంటలకు: క్యాంపు కార్యాలయం నందు జెండావిష్కరణ కార్యక్రమం, ఉదయం 8:45 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జెండావిష్కరణ కార్యక్రమం, ఉదయం 9:30 గంటలకు, ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు జెండావిష్కరణ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు వైరా పట్నం లో నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొంటారు, మధ్యాహ్నం 2:30 గంటలకు క్యాంపు కార్యాలయం లో 5 మండలాలకు సంబందించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, మరియు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.
కనకం పవన్ కళ్యాణ్ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కోర్డినేటర్

## అరుణాచలానికి ఆర్టీసి యాత్ర



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి: జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14.** గోదావరిఖని, పెద్దపెల్లి, కరీంనగర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త. గోదావరిఖని డిపో నుండి ఆగస్టు 17వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరనుంది. యాత్రలో భాగంగా కాణిపాకం, అరుణాచలం, వేలూరు గోల్డెన్ టెంపుల్, విష్ణు కంచి, శివ కంచి, అలంపూర్ జోగులాంబ క్షేత్రం మీదుగా ఆగస్టు 21న గోదావరిఖని చేరుకుంటుంది. ఈ యాత్రకు చార్జీలు: పెద్దలకు రూ.5600 పిల్లలకు రూ.4400. నిర్ణయించినట్లుగా ఒక ప్రకటనలో డిపో మేనేజర్ సంప్రదించవలసిందిగా కోరారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**యాచారం, ఆగస్టు 14(అక్షర రేఖ) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం జాతీయ జండా ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు గురువారం క్యాంపు కార్యాలయం సిబ్బంది తెలిపారు. గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి 15వ తేదీ ఉదయం 8: పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్) లో జాతీయ జెండా ఆవిష్కరిస్తారని తెలిపారు. ఉదయం 9:30 లకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం లోని అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం



:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
వరద ప్రవాహక ప్రాంతాల కాజ్వే కల్వర్టు
దగ్గర పటిష్ట పోలీస్ భద్రత జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన
కలెక్టర్, రాహుల్ రాజ్
జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు
వాతావరణం ప్రతికూల ప్రభావంతో
భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి
అన్న హెచ్చరికల మేరకు అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు బిజీ
హవేలి ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా
లో లెవెల్ కాజ్వే, పోచారం డ్యామును
సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు
జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 14(అక్షర రేఖా న్యూస్):** గురువారం హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా, పోచారం డ్యామును జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అప్రమత్తతే శ్రీరామరక్ష సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని , సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ధూప్ సింగ్ తండా లో హై లెవెల్ బ్రిడ్జి పనులు వర్షాబా ప్రభావంతో ప్రస్తుతం ఆగిపోయిన పనులను ప్రారంభించి నిర్మాణం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితి నిర్మానుష్యంగా ఉందని ఎటువంటి ప్రతికూల ప్రభావ పరిస్థితులతో విపత్తుల సంభవించిన సమర్థవంతంగా ఎదుర్కోవడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహ ఉధృతి ఉన్నప్పుడు వాగులు చెరువులు దాటడం చేయరాదని భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీస్ యంత్రాంగంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు రెవెన్యూ వ్యవసాయ, పోలీస్, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉంటూ పరిస్థితులను బేరీజు వేసుకొని సంసిద్ధతలో భాగంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 10 మంది సభ్యులతో 01 ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో వర్షపాత నమోదును దృష్టిలో పెట్టుకుని వర్షాలు సాధారణ స్థాయికి వచ్చేవరకు యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పోలీసు యంత్రాంగం ప్రజలకు రక్షణ కల్పించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని అధిక వర్షాలు వల్ల వాగులు చెరువులు ఉన్న దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎవరిని కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా చూస్తున్నామన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామని వివరించారు.అనంతరం పోచారం డ్యాం సందర్శించి నీటి ప్రవాహ ఉధృతి నీటిమట్టం వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, ఇతర పోలీసు అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కళ్యాణ లక్ష్మీ చెక్కులు, నూతన రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**అక్షర రేఖ రామగుండం/పెద్దపల్లి: జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14.** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు పాలకుర్తి మండలంలోని జయ్యారం, గుడిపెల్లి, కుక్కలగూడూరు, వెంనూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. జయ్యారంలో రూ.143 లక్షల వ్యయంతో రోడ్ల నిర్మాణంకు, కుక్కలగూడూరులో రూ.350.60 లక్షల వ్యయంతో రోడ్ల అభివృద్ధి, వెంనూర్లో రూ.30 లక్షల వ్యయంతో రోడ్డు పనులు, గుడిపెల్లిలో రూ.47.50 లక్షల వ్యయంతో రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన అనంతరం అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గారు కళ్యాణ లక్ష్మీ చెక్కులు మరియు నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, గ్రామాల అభివృద్ధి, రోడ్ల సదుపాయాలు, ప్రజల అవసరాలు తీర్చడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి

– వై విక్రమ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారిపై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్ నిర్వాసితులు పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని, వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని, అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు, వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లీనిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వీరభద్రం, హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, శివా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రెస్‌మీట్ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరైన టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ గురువారం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం లాంటి ప్రెస్‌క్లబ్‌ను అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ చేపట్టబోయే కార్యకలాపాలకు యూనియన్ అండదండలు అందచేస్తుందన్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యత్వం, భవిష్యత్ కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. టియూడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ ఆదర్శవంతంగా పని చేయాలన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూపాల్, మహేందర్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, జర్నలిస్టులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఇదే : ఉపాధ్యక్షులుగా మారబోయిన శ్రీనివాస్ (ఖమ్మం టివి), మల్లిఖార్జున్ (ఆంధ్రప్రభ), ఎనిగండ్ల శ్రీన ్న(సూర్య), జి.రామారావు (ప్రెస్‌మీడియా), శివాజీ(భద్రాద్రి న్యూస్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా జుజ్జూరి ఉపేందర్ (సాక్షి), ఇంద్రసేన (ప్రజాపక్షం), గోసు నాగేశ్వరరావు (ఫాస్ట్ న్యూస్), బుర్రి శ్రీనివాసరావు (పయనీర్), బిజ్జాల భాస్కర్ (మనప్రజా ప్రతినిధి) ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా నాగేశ్వరరావు (విజన్ ఆంధ్రా), టి.అశోక్ (యువగళం), మందా వెంకటేశ్వర్లు (పోరాటగళం) ఎన్నికయ్యారు

## పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది



**ఆగస్టు 14 అక్షర రేఖ న్యూస్:** జగిత్యాల జిల్లా లోని సింగరావుపేట గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర పిచ్చి మొక్కలు ఎక్కువ గా పెరగడం వల్ల అంబేద్కర్ గారి విగ్రహం పెట్టిన ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు మార్లు వెళ్లి చెప్పిన పట్టించుకోవడం లేదు అడిగి అడిగి అలసిపోయి స్వయంగా పిచ్చి మొక్కలు పీకేయడం జరిగింది. అసలు వీళ్లని ఉద్యోగాల నుంచి పీకేయాలనీ నా అభిప్రాయం ఎందుకంటే మన దేశం లో చదువు, ఉద్యోగం, స్వాతంత్ర హక్కులు ఇంకా మరెన్నో మన మహనీయుడు అంబేద్కర్ ఇచ్చినవే ఇప్పుడు నేను ఇలా స్వచ్చా గా రాయగలుగుతున్న అంటే ఆ మహనీయుడి వల్లే.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు

భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో

రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 14(అక్షర రేఖా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో మెదక్ కలెక్టరెట్ లోని వీసీ హల్ నుండి జిల్లా ఎస్పీ డీ . వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు



తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు వరదల వల్ల ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ వీసీ లో సంబంధిత శాఖల వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఈనెల 18న పెన్షన్ దారుల సదస్సు

**యాచారం, ఆగస్టు 14(అక్షర రేఖ) :** రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఈనెల 18న పెన్షన్దారుల సదస్సు యాచారం (అక్షర రేఖ న్యూస్.). 14. 8. 2025 రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఈ నెల 18న పెన్షన్ దారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు విహెచ్పిఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్ గురువారం తెలిపారు. డిఎస్ఆర్ గార్డెన్లో జరుగు వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సుకు ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు అనుమతి మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాళ్ల పాండు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ మాజీ అధ్యక్షులు జోగు అంజయ్య మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, వి హెచ్ పి ఎస్ యాచారం మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్ మాదిగ, మంచాల మండల అధ్యక్షులు పల్నాటి సుధాకర్ మాదిగ, యాచారం మండలం ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ యాచారం మండల ప్రధాన కార్యదర్శి కందుకూరు కొండల్ బోడ కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అదితి, సత్యం హాస్పిటల్స్ కి జరిమానా



**అక్షర రేఖ గోదావరిఖని/ పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14. జిల్లా కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేసిన హాస్పిటల్స్ కి జరిమానాలు విధించారు. లక్ష్మీ నగర్‌లోని శ్రీ అదితి హాస్పిటల్‌కు రూ. 1 లక్ష, సత్యం హాస్పిటల్‌కు రూ. 50,000, వెంకట సాయి క్లినికల్ ల్యాబ్‌కు రూ. 10,000 జరిమానాలు విధించబడ్డాయి. ప్రజారోగ్య విభాగం అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి నిర్లక్ష్య చర్యలు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయని హెచ్చరించారు.

## నాణ్యత లేని ఆహారం వడ్డించిన ప్రముఖ రెస్టారెంట్‌కు జరిమానా



**అక్షర రేఖ గోదావరిఖని /పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 14. నాణ్యత లేని ఆహారం వడ్డించిన ప్రముఖ రెస్టారెంట్‌కు రూ. 10,000 జరిమానా విధించింది రామగుండం నగర పాలక సంస్థ. ఒక వినియోగదారుడు తనకు వడ్డించిన ఆహారం నాణ్యంగా లేదని నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీకి ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆమె వెంటనే ప్రజారోగ్య విభాగం అధికారులను తనిఖీలకు ఆదేశించింది. ఈ తనిఖీలో రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించటంతో జరిమానా విధించామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి తెలిపారు. ఈ తనిఖీలో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరుల బృందం పాల్గొన్నారు . ప్రజారోగ్య విభాగం అధికారులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## నర్సాపూర్ పోలీసులు 24 గంటల వ్యవధిలో సంచలనం సృష్టించిన ఒక దోపిడి కేసు

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 14(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీసులు 24 గంటల వ్యవధిలో సంచలనం సృష్టించిన ఒక దోపిడి కేసును చేధించి, ఎందుకు పాల్పడిన ఒక పాత నేరస్థుడిని అరెస్టు చేసి, దొంగిలించిన ఆభరణాలను యథాథతంగా స్వాధీనం చేసుకున్నారు. నిందుతుడి వివరాలు: గజ్జల బిక్షపతి, తండ్రి: పద్మారావు, వయసు 27 సం., వృత్తి: డ్రైవర్, నివాసం: మదుల్వాయి గ్రామం, హవేలీఘన్పూర్ మండలం, మెదక్ జిల్లా. కేసు వివరాలు:తేదీ 13.08.2025 నాడు సాయంత్రం 5.00 గంటల సమయంలో, నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఒక 38 ఏళ్ల మహిళపై దాడి చేసి, ఒక తులం బరువు కలిగిన రెండు బంగారు చెవి రింగులు దోపిడి చేసిన ఘటన జరిగింది. నిందితుడు బస్సులో ప్రయాణిస్తూ బాధితురాలితో పరిచయం పెంచుకొని, మద్యం, చేపలు, డబ్బు ఇస్తానని ప్రలోభపెట్టి, నర్సాపూర్ లో ఆమెతో కలిసి దిగి, మద్యం కొనుగోలు చేసి, ఆ తర్వాత ఆమెను సమీప అటవీప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ మద్యం సేవించిన అనంతరం మద్యం మత్తులోకి జారుకున్న బాధితురాలిపై దాడి చేసి, బంగారు రింగులు లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని నర్సాపూర్. సిఐ శ్రీ జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన ప్రారంభించడం జరిగింది. పరిశోధనలో భాగంగా పరిశోధన బృందం నర్సాపూర్ లో వైన్స్ షాపులో కీలకమైన సీసీటీవీ ఆధారాలను, నిందితుడు వేసుకున్న బట్టలు, ఆనవాళ్ళ గురించిన కీలకమైన సమాచారాన్ని సేకరించింది.. ఈరోజు ఉదయం, నిందితుడి కి సంబందించిన నమ్మదగిన సమాచారం మేరకు గుమ్మడిదలలో అరెస్టు చేసి, అతని దగ్గరి నుండి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి నేర చరిత్ర: నిందితుడు బిక్షపతి మదుల్వాయి గ్రామానికి చెందినవాడు. గతంలో పలు నేరాల్లో అరెస్టు కావడం జరిగింది. మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం, మూడు సంవత్సరాల క్రితం, ప్రేమ వివాహం చేసుకుని, రెండో భార్యతో గుమ్మడిదలలో నివసిస్తున్నాడు. మద్యం, జూదం వంటి వ్యసనాలకు బానిస కావడమే కాక విలాసవంతమైన ఆస్తి నేరాలకు పాల్పడ్డాడు. 2015 సంవత్సరంలో మెదక్ టౌన్ పరిధిలో దొంగతనం కేసులో మొదటిసారిగా అరెస్టయ్యాడు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో (10) ఆస్తి నేరాలు,





అలాగే ఒక కేసులో కూడా నిందితుడిగా ఉన్నాడు. ఇటీవల గుమ్మడిదల పరిధిలో చేసిన నేరాలలో అరెస్టు అయి, తేదీ 11.08.2025 నాడు కంది జైలు నుండి నుండి విడుదల కావడం జరిగింది. నిన్నటి రోజు అనగా తేదీ 13.08.2025 నాడు తన పాత కేసుల విషయంలో న్యాయవాదిని కలిసేందుకు మెదక్‌కు వెళ్లి, తిరుగు ప్రయాణంలో బస్సులో బాధితురాలితో పరిచయం పెంచుకొని, మద్యం, చేపలు మరియు డబ్బు ఇస్తానని మోసపూరిత మాటలు చెప్పి, ఆమెను నర్సాపూర్ అటవీ ప్రాంతానికి తీసుకవెళ్లి, మద్యం సేవించిన అనంతరం మత్తులోకి జారుకున్న ఆమె పై రాయితో దాడి చేసి, చెవి రింగులు లాక్కొని పరారయ్యాడు. పాత కేసుల వివరాలు: క్రైమ్ నం: 35/2015 మెదక్ టౌన్. పీఎస్ ం: 218/2015 మెదక్ టౌన్ పీఎస్ క్రైమ్ నం: 39/2021 పీఓ ఎస్ సి ఓ యాక్ట్ మెదక్ టౌన్ పీఎస్ క్రైమ్ నం: 654/2021 ఆల్వాల్ పీఎస్ క్రైమ్ నం: 29/2023 నారాయణఖేడ్ పీఎస్ క్రైమ్ నం: 130/2023 హత్నూర పీఎస్ క్రైమ్ నం: 38/2024 మెదక్ టౌన్ పీఎస్ క్రైమ్ నం: 240/2024 మెదక్ టౌన్ క్రైమ్ నం: 263/2024 మెదక్ టౌన్ , క్రైమ్ నం: 146/2024 గుమ్మడిదల పీఎస్, క్రైమ్ నం: 159/2024 గుమ్మడిదల 24 గంటల వ్యవదిలో దోపిడి కేసును ఛేదించి నిందుతుదిని అరెస్టు చేసి దొంగ సొత్తు ను రికవరీ చేసిన డీఎస్పీ తూప్రాన్ జె. నరేందర్ గౌడ్, సి. ఐ జాన్‌రెడ్డి, యస్. ఐ శ్రీ బి .లింగం, పిసి శ్రీకాంత్ బృందం ను జిల్లా యస్పి శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐ. పి యస్, అదనపు ఎస్పీ మహేందర్ అభినందించి, రివార్డులు అందజేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దన్నారు. .రాబోయే 2 రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని,సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు...

## కళ్ల ముందే కుప్పకూలిన భవనం

**హైదరాబాద్ :** ధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. ఇటు హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో తెలియని పరిస్థితి. నాలాలు కూడా విపరీతంగా ఉప్పొంగి ప్రవహిస్తాయి. భారీ వర్షానికి మూసీ నదికి వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి బేగంబజార్‌లో పురాతన బిల్డింగ్ కుప్పకూలిపోయింది. ఈ ఘటన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని కూల్చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ భవన యజమాని పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. కాగా, బేగంబజార్ ప్రాంతంలో ఇలాంటి పురాతన బిల్డింగ్స్‌లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో.. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

101అత్యంత ప్రమాదకరస్థితిలో సింగూరు డ్యామ్

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లాలో డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లపై నిషేధం**

**జగిత్యాల :** జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిస్థాయిలో నిషేధం అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజే లు, సౌండ్ సిస్టంలు పూర్తిస్థాయిలో నిషేధమని ఇట్టి విషయంలో గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి మొదలుకొని నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నరు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** సమయం: ఉదయం 08:00గంటలు వేదిక :జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ఖమ్మం ఆహ్వానం జిల్లా కాంగ్రెస్ నాయకులకు, అనుబంధ సంఘ అధ్యక్షులకు, ప్రస్తుత మాజి ప్రజా ప్రతినిధులకు, డివిజన్ అద్యక్షులకు, కార్యకర్తలకు, అభిమానులకు మనవి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించెదరు శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు అన్నెం గోపాలరావు మేనేజర్ జిల్లా కాంగ్రెస్ కార్యా కార్యాలయం సంజీవరెడ్డి భవన్

## వార్త.నా క్లాస్ మెట్ రామనాధం పరిచయ సందేలికాలేజీల గడప తొక్కని యూనివర్సిటీల మెట్లు ఎక్కని ప్రపంచ విద్యావంతుడికి హృదయపూర్వక నివాళులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 14** విశాఖపట్నం ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించి బాల్యంలో జీతగాడుగా పనిచేస్తూ సమాజ అభివృద్ధికి విద్యా విజ్ఞానమే మూలమని తన కూలితల్లి సహకారంతో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని కాలేజీలకు యూనివర్సిటీలకు వెళ్లకుండానే 121 డిగ్రీ చదువులు సాధించి ప్రపంచంలోనే అత్యంత డిగ్రీలు సాధించిన వ్యక్తిగా గుర్తింపు పొంది హైదరాబాదు నందు దూరదర్శన్ డైరెక్టర్గా నిరాడంబర జీవితాన్ని గడిపి తన జీవితాన్ని సమాజానికి అందించి ఆదర్శ మానవతావాదిగా పేరుగాంచిన పట్నాల సుధాకర్ పట్టాలసుధాకర్ గుర్తింపు పొందిన వారితో ఒక సందర్భంలో రవీంద్ర భారతి నందు వారితోపాటు సామాజిక సేవకునిగా సన్మానమును పొందిన సందర్భంలో ఏర్పడిన స్నేహం చిరకాల స్నేహితుడు నిన్న అకాల మరణం చెందడం అత్యంత బాధాకరం ఆదర్శమూర్తికి నివాళులు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి రేపటి పౌరుల కోసం ఆదర్శమూర్తి అయినా నేటి విద్యార్థులకు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాది మాల మహానాడు మూమెంట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు జై భీమ్ జై అంబేద్కర

## గాంధీ విగ్రహం వద్ద పతాకావిష్కరణ

**యాచారం, ఆగస్టు 14 (అక్షర రేఖ) :** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ఆర్యవైశ్య సంఘం కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు యాచారం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యనారాయణ గుప్తా కోశాధికారి ఆలంపల్లి యాదగిరిగుట్ట గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సభ్యులకు మరియు ఆర్యవైశ్య బంధుమిత్రులకు తెలియజేయునది ఏమనగా శుక్రవారం (15-08-2025) రోజు స్వతంత్ర దినోత్స వం సందర్భంగా యాచారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. కనుక ఉదయం 8: గంటలకు యాచారం నందు గల మాత్మ గాంధీ విగ్రహం వద్దకు వచ్చి 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని మనస్ఫూర్తిగా అందరికీ ఆయన ఆహ్వానం పలికారు. సదా మీ సేవలో ఇట్లు. వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా యాచారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యనారాయణ గుప్తా. కోశాధికారి ఆలంపల్లి యాదగిరిగుట్ట మరియు కార్యవర్గం అందరూ తప్పక రావాలి ఈ మంచి కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## మా బాధలు పోయేది ఎప్పుడు.



యాచారం (అక్షర్ రేఖ న్యూస్) 14.8.2025. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి అనుబంధ గ్రామం కొమ్మని బాయ్ సుమారుగా 100 కుటుంబాలకు పైగానే ఉంటారు బావులు పొలాలు ఉన్నాయి దున్నుకొని బతికేటోళ్లు కష్టజీవులు ప్రతి కూరగాయ పండిస్తారు అట్టి కూరగాయలు బండమీద వేసుకొని యాచారం ఇబ్రహీంపట్నం తీసుకెళ్లి అమ్ముకొని వస్తారు కానీ వర్షాలు వడి రోడ్డు మొత్తం గుంతలుగా పడి బురద బురదగా రోడ్డు మారితే పోయేది ఎట్లా వచ్చేది ఎట్లా అని ఇబ్బంది పడుతున్నారు రైతులు రోడ్డు ఇలా ఉంటే ప్రయాణం ఎలా చేయాలి అని గ్రామస్తులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. కానీ స్పందనే కరువైంది ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కొమ్మును బాయ్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుచున్నారు

## డిసిసిబి చైర్మన్ పదవి కాలం మరో ఆరునెలలు పొడిగింపు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన డిసిసిబి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి.



**ఆగస్టు 14 అక్షర రేఖ ఆదిలాబాద్ ప్రతినిధి.** డిసిసిబి చైర్మన్ పదవి కాలం ఈ మధ్యలో ముగియనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసిసిబి పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# భారీ వర్షాలు.. వణుకుతున్న భాగ్యనగరం..

-మొదటిపేజీ తరువాయి

జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుంచి మూసీ నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ పుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది. అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా పూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ తెరపైకి జిల్లాల విభజన!

-మొదటిపేజీ తరువాయి

లెక్కలకు వెళితే.. వచ్చే నియోజకవర్గాల పునర్విభజనను కూడా ప్రస్తుత జిల్లా యూనిట్‌గానే చేయాల్సి ఉంటుంది. అయితే నేల స్వభావాలు, పర్యావరణం, పంటలు, ఉమ్మడి సంస్కృతి, భాష, యాస, అన్నింటికంటే ముఖ్యంగా ఏకరీతి మానసిక స్థితి.సామాజిక శక్తుల పొందికతో పాటు జీవన శైలి, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు, కట్టుబొట్టు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాల ఏర్పాటు చేయాల్సి ఉన్నా..గతంలో కొన్నిచోట్ల వాటిని పాటించలేదన్న అసంతృప్తి ఉంది.

ఒకప్పుడు రాజధానిగా వెలిగిన వరంగల్‌ను కూడా అశాస్త్రీయంగా విభజించారని చెబుతూ..ఉమ్మడి వరంగల్ కింద ఉన్న జిల్లాలన్నిటినీ మళ్లీ ఒక్కటి చేయాలన్న డిమాండ్‌తో ఇటీవల ఏర్పడిన జేఏసీ ఉద్యమ కార్యాచరణకు పిలుపునివ్వడం గమనార్హం.

**సౌలభ్యం కోసమే అయినా..**

కొత్త జిల్లాల ఏర్పాటు.. వికేంద్రీకరణ ద్వారా సుపరిపాలనను మెరుగుపరచడం, పరిపాలనా సౌలభ్యాన్ని పెంచడం కోసమే జరిగినా, ప్రస్తుతం రాష్ట్రంలో పలు శాసనసభ నియోజకవర్గాలు మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయి. దీంతో ఆయా నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఏ జిల్లా యంత్రాంగానికి పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండటం లేదు.

ఉదాహరణకు పాలకుర్తి నియోజకవర్గం మహబూబాబాద్, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో ఉండగా, హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల పరిధిలో ఉంది. ఇల్లందు నియోజకవర్గం ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో విస్తరించి ఉంది. గిరిజన జనాభా అధికంగా ఉన్న ఖానాపూర్ నియోజకవర్గం సైతం మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో వ్యాపించి ఉంది.

తుంగతుర్తి నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో ఉంది. అలాగే చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాలు సైతం మూడేసి జిల్లాల్లో ఉన్నాయి. దీంతో సమాంతర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, సమీక్షలకు పలు అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఎంపీలు, ఎమ్మెల్యేలు అంటున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో ఉన్న ప్రభుత్వం, జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఎలాంటి నిర్ణయానికీ రాలేకపోతోంది.

**ఇదీ జిల్లాల ఏర్పాటు చరిత్ర**

కుతుబ్‌షాహీలు మొదలుకుని ఆసఫ్ జాహీల వరకు పరిపాలనా సౌలభ్యం కోసం సర్కార్‌లు, సుభాలుగా కొనసాగిన ప్రాంతాలను 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన సమయంలోనే.. హైదరాబాద్ స్టేట్‌లో తెలుగు మాట్లాడే ప్రాంతాలను తెలంగాణలో, మరాఠి మాట్లాడే వారిని బొంబాయి రాష్ట్రంలో, కన్నడ మాట్లాడే వారిని సమీప కన్నడ జిల్లాల్లో విలీనం చేశారు. దశాబ్దాల పాటు తెలంగాణలో 9 జిల్లాలు కొనసాగగా 1978లో కొత్తగా రంగారెడ్డి జిల్లా ఏర్పాటైంది. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం 2016లో కొత్తగా మరో 21 జిల్లాలు, 2019లో మరో 2 జిల్లాలు ఏర్పాటు చేయటంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య మొత్తం 33కు చేరింది.

**1956 తొలి పునర్విభజన %-% జిల్లాలు ఇలా:**

**హైదరాబాద్**

ప్రస్తుతం ఉన్న ప్రాంతాలతో పాటు గుల్బర్గా (ప్రస్తుత కర్ణాటకలో) నుండి తాండూరు, మెదక్‌లోని వికారాబాద్, మహబూబ్‌నగర్‌లోని పరిగి ప్రాంతాలను కలిపి హైదరాబాద్ జిల్లాను పునర్వ్యవస్థీకరించారు. 2016 విభజనలో హైదరాబాద్ జిల్లాను యథావిధిగా ఉంచారు.

**మహబూబ్‌నగర్‌జి**

పది తాలూకాలతో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాకు అదనంగా రాయచూర్ (ప్రస్తుత కర్ణాటక) నుండి గద్వాల, ఆలంపూర్, గుల్బర్గా నుండి కొడంగల్ ప్రాంతాలను కలిప్పారు. ఇందులో ఉన్న పరిగిని హైదరాబాద్‌లో కలిపారు. 2016%–%2019 విభజనలో కొత్తగా నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లాలు ఏర్పాటు చేశారు. షాద్‌నగర్, అమనగల్ తదితర మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారు.

**నల్లగొండ**

కుతుబ్‌షాహీల నుండి ఒకే జిల్లాగా కొనసాగిన ఈ జిల్లాలో 1956లోనూ పెద్దగా మార్పులు చేయలేదు.నల్లగొండ,, భువనగిరి, సూర్యాపేట, మిర్యాలగూడ, దేవరకొండ, రామన్నపేట, హుజూర్‌నగర్ తాలూకాలతో కొనసాగింది. అయితే 2016లో కొత్తగా యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలను ఏర్పాటు చేశారు.

**మెదక్**

మెదక్ సుభాగా వందల ఏళ్లు కొనసాగిన ఈ జిల్లాలో సంగారెడ్డి, మెదక్, ఆందోలు, వికారాబాద్, సిద్దిపేట, గజ్వేల్, నర్సాపూర్ తాలూకాలుండేవి. 1956 పునర్విభజనలో వికారాబాద్‌ను హైదరాబాద్‌లో కలిపి, గుల్బర్గాలో ఉన్న జహీరాబాద్, నారాయణఖేడ్‌లను మెదక్ జిల్లాలో చేర్చారు. 2016లో కొత్తగా సిద్దిపేట, మెదక్ జిల్లాలను ఏర్పాటు చేశారు.

**కరీంనగర్**

సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఎలగందల్ జిల్లా ఆపై కరీంనగర్‌గా మారిపోయింది. 1956లో ఈ జిల్లా సిరిసిల్ల, మెట్‌పల్లి, జగిత్యాల, సుల్తానాబాద్, మహదేవ్‌పూర్, హుజూరాబాద్ తాలూకాలతో కొనసాగింది. 2016లో కొత్తగా పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలను ఏర్పాటు చేశారు.

**వరంగల్**

వరంగల్ సుభాగా కాకతీయుల రాజధానికిగా ఉన్న వరంగల్‌లో 1956 నాటికి, పాకాల, ములుగు, మహబూబాబాద్, పరకాల తాలూకాలుండగా, 1952 అనంతరం జనగామ తాలూకాను వరంగల్ జిల్లాకు మార్చారు. 1953కు ముందు ఖమ్మం జిల్లా మొత్తం వరంగల్‌లో ఉండేది. 2016%–%19లలో కొత్తగా హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాలను ఏర్పాటు చేశారు.

**ఖమ్మం**

1953 అక్టోబర్ ఒకటిన ఏర్పాటైన ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మధిర, ఇల్లందు, బూర్గుంపహాడు, పాల్వంచ తాలూకాలుండగా, 1959లో భద్రచాలం సబ్ డివిజన్ గ్రామాలను తూర్పుగోదావరి నుండి ఖమ్మం జిల్లాకు మార్చారు. 2016లో కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేశారు.

**నిజామాబాద్**

చాలా కాలం పరిపాలన కేంద్రంగా ఉన్న ఈ జిల్లాలో నిజామాబాద్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ తాలూకాలుండేవి. 1956 పునర్విభజనలో బొంబాయి రాష్ట్రంలోని నాందేడ్ జిల్లాలో తెలుగు మాట్లాడే బిచ్కుంద, మద్నూర్, జుక్కల్‌లను నిజామాబాద్ జిల్లాలో విలీనం చేశారు. 2016 తర్వాత కామారెడ్డి జిల్లా ఏర్పాటయ్యింది.

**ఆదిలాబాద్**

ఆదిలాబాద్, ఉట్నూరు, ఖానాపూర్, నిర్మల్, బ్యోథ్, చెన్నూరు, సిర్పూరు, లక్సెట్టిపేట, ఆసిఫాబాద్ తాలూకాలతో పాటు పాటు ఇదే జిల్లాలో భాగంగా కొనసాగిన కిన్వత్, రాజూరా తాలూకాలతో ఈ జిల్లా కొనసాగింది. కానీ 1956లో మరాఠి మాట్లాడే వారు అధికంగా ఉన్న కిన్వత్, రాజూరాలను బొంబాయిలో కలిపారు. నాందేడ్ నుండి ముధోల్‌ను ఆదిలాబాద్‌లో కలిపారు. 2016లో కొత్తగా మంచిర్యాల, కుమ్రుం భీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలను ఏర్పాటు చేశారు.

**రంగారెడ్డి**

1978 ఆగస్టు 15న ఏర్పాటైన హైదరాబాద్ రూరల్ జిల్లాను అదే సంవత్సరం అక్టోబర్‌లో కేవీ రంగారెడ్డి జిల్లాగా మార్చారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడైన కొండా వెంకట రంగారెడ్డి పేరు మీద ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. 2106లో మహబూబ్‌నగర్ నుండి షాద్‌నగర్, ఆమనగల్ తదితర ప్రాంతాలను అదనంగా రంగారెడ్డి జిల్లాలో చేర్చి, కొత్తగా మేడ్చల్%–%మల్కాజిగిరితో పాటు వికారాబాద్ కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేసి మహబూబ్‌నగర్ నుండి కొడంగల్‌ను కొత్తగా విలీనం చేశారు.

## భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి

హైదరాబాద్

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.



## 50 అంతస్తుల్లో 'ఏక్తా మాల్'!

-మొదటిపేజీ తరువాయి

భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర తోలు పరిశ్రమల ప్రోత్సాహక సంస్థ (టీఎసఎల్ఐపీసీ)కి చెందిన 5.16 ఎకరాలను ఈ భవనం కోసం కేటాయించారు. ఇక్కడ ఆరు అంతస్తుల్లో భవన నిర్మాణానికి ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. అయితే దీన్ని 50 అంతస్తుల్లో నిర్మించాలని ఇటీవలనిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ఏజెన్సీగా తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సాహక సంస్థ (టీజీటీపీసీ) వ్యవహరించనుంది. సీఎం ఆదేశాల నేపథ్యంలో అధికారులు కొత్త ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. 50 అంతస్తుల్లో భవన నిర్మాణానికి దాదాపు రూ.1500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. నిధుల సమస్య లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో దీన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 50 అంతస్తుల్లో నిర్మాణం పూర్తయ్యాక.. ఆరు అంతస్తుల్లో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ కేంద్రాలు ఉంటాయి. ముఖ్యంగా తెలంగాణలోని 33 జిల్లాల నుంచి ఎగుమతులకు అర్హత ఉన్న 33 రకాల ఉత్పత్తులను ఇప్పటికే గుర్తించారు. వీటికి కొత్త భవనంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. అలాగే తెలంగాణ నుంచి భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన ఉత్పత్తులనూ ఇక్కడ విక్రయించనున్నారు. మిగతా 44 అంతస్తులను ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించాలని భావిస్తున్నారు. ఈ 50 అంతస్తుల భవనం పూర్తయితే నగరంలో అతిపెద్ద ప్రభుత్వ వాణిజ్య భవనం అవుతుందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

## బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

న్యూఢిల్లీ

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని బీజేపీ శ్రేణులకు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. బాధితులకు ఆహారం, తాగునీటితోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని గురువారం ఓ ప్రకటనలో ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజల కోసం యంత్రాంగం సహాయ చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. బాధితులకు అండగా నిలవాలని కోరిన కిషన్ రెడ్డి.. కేంద్ర హోంమంత్రి ఆదేశాలతో రాష్ట్రంలో పర్యటనకు 7 జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాలో రెండు బృందాలు, ఖమ్మం, నిర్మల్, ములుగు, హైదరాబాద్, మహబూబాబాద్ జిల్లాల్లో ఒక్కో బృందం సిద్ధంగా ఉన్నాయని వివరించారు.

# సిండికేట్‌కే 'కోడిగుడ్లు'!

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని పిల్లలకు కోడిగుడ్లు పంపిణీ చేసే టెండర్లు మెజారిటీగా పాత కాంట్రాక్టర్లకే దక్కాయి. 33 జిల్లాల్లో కోడిగుడ్ల సరఫరాకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ గత నెలలో జిల్లా కొనుగోలు కమిటీ (డీపీసీ)ల ద్వారా ప్రారంభం కాగా, ఇప్పటికే 31 జిల్లాల్లో టెండర్లు తెరిచారు. టెండర్లు దక్కించుకున్న వారిలో రెండేళ్లుగా పంపిణీ చేసిన ఏడుగురు కాంట్రాక్టర్లు(పాతవారే) ఉండగా, కొత్తగా మరో ముగ్గురు పౌల్ట్రీ రైతులు ఉన్నారు. మరో రెండు జిల్లాల్లో టెండర్లు తెరిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాల్సి ఉంది. రెండ్రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కానుంది. అయితే ఈ రెండు జిల్లాలు సైతం పాత కాంట్రాక్టర్లకే దక్కే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**జోనల్ నుంచి జిల్లా వరకు...**

అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల పంపిణీకి సంబంధించి రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఈ ఏడాది మార్చి 30న జోనల్ స్థాయి టెండర్లు పిలిచింది. పంపిణీలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామంటూ టెండరు నిబంధనలు కొత్తగా రూపొందించింది. ఈ నిబంధనలు కేవలం బడా రైతులు, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లకే అనుకూలంగా ఉన్నాయంటూ పౌల్ట్రీ రైతులు సీఎం దృష్టికి సైతం తీసుకెళ్లారు. దీంతో పలుమార్లు టెండరు గడువును పొడిగించిన అధికారులు, దాదాపు మూడున్నర నెలల తర్వాత టెండరును రద్దు చేశారు. ఆ తర్వాత జోనల్ స్థాయిలో కాకుండా జిల్లా స్థాయిలో కాంట్రాక్ట ఎంపిక చేయాలని నిర్దేశించిన ప్రభుత్వం..ఆ మేరకు అంగన్‌వాడీలతో పాటు గురుకులాలు, హాస్టళ్లు, కేజీబీవీలు, మోడల్‌స్కూల్స్ తదితర ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటికీ ఒకే కాంట్రాక్టర్‌ను జిల్లా స్థాయిలో ఎంపిక చేయాలని సీఎస్ రామకృష్ణారావు జూలై 3న ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లాస్థాయిలో టెండర్లను డీపీసీలు పిలిచాయి.

**కఠిన నిబంధనలతో చెక్**

కేవలం పౌల్ట్రీ ఫామ్‌కు యజమానిగా ఉన్న రైతు మాత్రమే టెండర్‌లో పాల్గొనాలని, అద్దె ప్రాతిపదిక రైతుకు అవకాశం లేదని స్పష్టం చేసింది. మూడు సంవత్సరాలుగా నిర్దేశించిన లొకేషన్లో ఫామ్ నిర్వహించాలని స్పష్టం చేస్తూ ఒక రైతు గరిష్టంగా ఎనిమిది జిల్లాల్లో టెండరుకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. దరఖాస్తుదారుడు ఏటా రూ.5 కోట్ల విలువైన కోడిగుడ్లు వరుసగా మూడేళ్లు సరఫరా చేసి ఉండాలి. 2022%–23, 2023–24, 2024–%25 సంవత్సరాల్లో కనీసం రూ.4 కోట్ల టర్నోవర్ ఉన్న పౌల్ట్రీ రైతు మాత్రమే టెండర్‌లో పాల్గొనేందుకు అర్హత ఉంటుంది. దరఖాస్తుదారుడికి అగ్‌మార్క్ సర్టిఫికెట్‌తో పాటు రిప్లికా సీరియల్ నంబర్‌తో కూడిన గ్రేడింగ్ సర్టిఫికెట్ టెండర్ తేదీ కంటే ముందుగా ఉండాలి. టెండర్‌లో కోట్ చేసిన కోటాలో కనీసం 40 శాతం కాంట్రాక్టర్ సొంత ఫామ్‌లో ఉత్పత్తి కావాలి.

మిగిలిన మొత్తాన్ని సమీపంలోని రైతుల నుంచి తీసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకు సంబంధించిన పశుసంవర్ధక శాఖ ధ్రువీకరణ తప్పనిసరి చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 350 మంది పౌల్ట్రీ రైతులు ఉన్నారు. వీరిలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు కేవలం ఇప్పటివరకు కొనసాగిన కాంట్రాక్టర్లకే ఉన్నాయనేది రైతుల వాదన. తాజాగా జిల్లా స్థాయి టెండర్ల విధానం ద్వారా ఎంపికైన వారిలో గతంలో కాంట్రాక్టులు దక్కించుకున్న ఎనిమిది మందిలో ఈసారి ఏడుగురికి మళ్లీ అవకాశం దక్కింది. కొత్తగా ముగ్గురు రైతులకు కాంట్రాక్టులు దక్కాయి. ఒక్కో కాంట్రాక్టర్‌కు గరిష్టంగా 2 నుంచి 8 జిల్లాల కాంట్రాక్టు దక్కింది.

గుడ్ల సరఫరా కాంట్రాక్టర్లు నిర్దేశించిన కోటాను గడువు ప్రకారం స్టాక్ పాయింట్ వద్ద డెలివరీ చేయాలి. అయితే పాత కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఉన్నతాధికారుల నుంచి ముఖ్యమంత్రి కార్యాలయం వరకూ ఫిర్యాదులు వెళ్లాయి.

**మార్కెట్ ధర కంటే అధికంగా...**

నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) తాజా వివరాల ప్రకారం.. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కోడిగుడ్డ ధర ఒక్కంటికి రూ.5.23గా ఉంది. హైదరాబాద్ మార్కెట్‌లో రూ.485కు వంద గుడ్లు లభిస్తుండగా, వరంగల్‌లో రూ.487గా ఉంది. ధరల వత్యాసం సగటున 2 శాతం అటుఇటుగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. అయితే తాజాగా కోట్ చేసిన గుడ్ల ధరలు బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే అత్యధికంగా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం కాంట్రాక్టర్లు ఒక్కో గుడ్డుకు రూ.6.10 నుంచి రూ.6.40 మధ్యలో కోట్ చేశారు. హైదరాబాద్‌లో రూ.6.10 చొప్పున కోట్ చేయగా, మహబూబ్‌నగర్‌లో రూ.6.40 చొప్పున కోట్ చేశారు. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో రూ.6.39 చొప్పున, ఆదిలాబాద్‌లో రూ.6.36, జనగామ జిల్లాలో 6.28, జగిత్యాల జిల్లాలో రూ.6.14 చొప్పున కోట్ చేసిన వారికి కాంట్రాక్టు దక్కింది. హోల్‌సేల్ ధరల పోలిస్తే..తక్కువకు సరఫరా చేయాల్సి ఉండగా... ఇక్కడ అందుకు భిన్నంగా బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధరకు కోట్ చేసినా కాంట్రాక్టు దక్కడం విశేషం. అయితే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుదారుల పోటీ లేకపోవడంతో కోట్ చేసిన ధరకే టెండర్ దక్కినట్టు తెలుస్తోంది.

# కన్నీటి వరద



-మొదటిపేజీ తరువాయి

90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉన్న ఈ గ్రామంపై గురువారం మధ్యాహ్నం 12 గంటలకు క్లౌడ్‌బరస్ట్ విరుచుకుపడింది. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వరద ముంచెత్తింది. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు తెలిసింది. మచైల్ మాత యాత్ర కోసం అప్పటికే చోసితీ గ్రామానికి చేరుకున్న భక్తులు భయకంపితులయ్యారు. సామూహిక వంటశాల(లంగర్)లో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. వంటశాలలోకి వరద నీరు చేరింది. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. వర్షం, వరద ధాటికి ఇప్పటిదాకా 46 మంది మృతి చెందినట్లు గుర్తించారు.

**మృతదేహాలు ఛిద్రం**

చోసితీలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలు ముక్కలయ్యాయి. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చాయి. ఎటుచూసినా రక్తపు మరకలే. మృతదేహాల ఊపిరితిత్తుల్లోకి కూడా బురద చేరింది. పక్కటెముకలు విరిగిపోయాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. బురదను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇక క్షతగాత్రులు షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని అంటున్నారు. అసలేం జరిగిందో చెప్పలేకపోయారు. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కిష్తవాడ్‌తోపాటు రాజౌరీ, ఉదంపూర్, పూంచ్, కథువా తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తావి, చినాబ్, ఉజ్, సురాన్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**సహాయక చర్యలు వేగవంతం చేయాలి: మోదీ**

కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాల్లో 40 మందికిపైగా భక్తులు, ప్రజలు మృతిచెందడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికిప్పుడు సమీక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. సహాయక, పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. చోసితీ గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధితులను ఆదుకోవాలని సూచించారు. క్లౌడ్ బరస్ట్ గురించి తెలిసిన వెంటనే కిష్తవాడ్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ వర్మతోపాటు సీనియర్ అధికారులు చోసితీకి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు రంగంలోకి దిగారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, వరదల నేపథ్యంలో మచైల్ యాత్రను అధికారులు రద్దు చేశారు. ప్రజలు, యాత్రికుల సహాయార్థం కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో తొమ్మిది రోజుల క్రితమే క్లౌడ్ బరస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మరణించగా, గల్లంతైన 68 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు.

**విశిష్టమైన యాత్ర**

మచైల్ మాత యాత్ర జూలై 25న ప్రారంభమైంది. సెప్టెంబర్ 5న ముగియనుంది. చోసితీ నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 9,500 అడుగుల ఎత్తులో మచైల్ మాత ఆలయం ఉంది. ఈ గ్రామం నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. యాత్రికులు తొలుత ఇక్కడికి వాహనాల్లో చేరుకుంటారు. తర్వాత కాలినడకన దుర్గా మాత ఆలయానికి వెళ్తారు. ప్రతిఏటా జరిగే ఈ యాత్రలో వేలాది మంది పాల్గొంటారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. ఇది చాలా విశిష్టమైన యాత్రగా పేరుగాంచింది. యాత్ర కోసం చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు.

# 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

న్యూఢిల్లీ

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) డ్రైవ్ నిర్వహించి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లనూ వెల్లడించాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. వారిని ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారో కారణాలు సైతం స్పష్టం చేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీలతో కూడిన ధర్మాసనం నిర్దిష్ట ఆదేశాలు జారీ చేసింది. ఆ వివరాలను.. జిల్లాలవారీగా సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లతోపాటు, బిహార్ ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్‌లో కూడా ఆగస్టు 19లోగా ప్రచురించాలని సూచించింది. ఏ ఓటరును ఎందుకు తొలగించారనే విషయాన్ని.. ఓటర్ ఐడీ నంబర్ల సాయంతో తెలుసుకునేలా ఆ డాక్యుమెంట్లు ఉండాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఎవరైనా ఓటర్ల జాబితాలో తమ పేరు మళ్లీ చేర్చాలంటూ దరఖాస్తు సమర్పించేటప్పుడు.. వారు గుర్తింపు పత్రంగా ఆధార్‌కార్డును కూడా సమర్పించవచ్చని పేర్కొంటూ పేపర్లలో, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో బహిరంగ నోటీసులు ఇవ్వాలని సూచించింది. ఓటు హక్కుకు సంబంధించి.. ఆమోదించతగ్గ 11 పత్రాల్లో ఆధార్ కార్డును కూడా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

**రాజకీయ పార్టీలకు ఇచ్చాం..**

జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను బూత్‌ల స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఇప్పటికే ఇచ్చామని ఈసీ తరపున వాదనలు వినిపించిన రాకేశ్ ద్వివేది గురువారం కోర్టుకు తెలపగా.. తమ ఓటు ఉందో లేదో తెలుసుకునేందుకు ఓటర్లు రాజకీయ పార్టీల దగ్గరికి ఎందుకు వెళ్లాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "ఓటర్లు స్థానిక రాజకీయ పార్టీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేని యంత్రాంగం మీ వద్ద లేదా? ఇంటర్‌నెట్ ద్వారా మీరు ఈ పని ఎందుకు చేయకూడదు?" అని జస్టిస్ సూర్యకాంత్ ఈసీని ప్రశ్నించారు. దీనికి రాకేశ్ ద్వివేదీ.. ఓటర్ ఐడీ నంబర్‌తో వెతకడం ద్వారా జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిదీ ఓటర్లు తెలుసుకునే వీలుందని జవాబిచ్చారు. దీనికి ధర్మాసనం.. తొలగించినవారి పేర్ల జాబితానే ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించింది. "చనిపోయిన/ఒకచోటు నుంచి మరోచోటుకు వెళ్లిపోయిన/రెండుచోట్ల ఉన్నవారి పేర్లనుఎందుకు పెట్టరు?" అని జస్టిస్ బాగ్చీ అడిగారు. "మీరు ఆ వివరాలను బహిరంగపరిస్తే.. ఈసీ మీద ఉన్న అభిప్రాయాలు మారుతాయి" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. పారదర్శకత వల్ల ఓటర్లలో విశ్వాసం కలుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో లేనివారి పేర్లు కారణాలతో సహా వెల్లడిస్తే ఓటర్లు పరిష్కార చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని.. కాబట్టి అందరికీ అర్థమయ్యే భాషలో, సామాన్యులకు అనుకూలంగా ఉండే విధంగా.. తొలగించిన వారి పేర్లు వెల్లడించాలని ఆయన స్పష్టం చేశారు. ఉదాహరణకు.. పూనం దేవి అనే మహిళ పేరు తొలగిస్తే.. తన పేరు ఎందుకు తొలగించారో తెలుసుకునేలా ఆ జాబితా ఉండాలని సూచించారు. ఈసీ అప్‌లోడ్ చేసే పత్రాలు 'సెర్చబుల్ ఫార్మాట్'లో.. అంటే, ఓటరు గుర్తింపు కార్డుడ నంబరుతో వెతుక్కోగలిగేలా ఉండాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, వృందా గ్రోవర్ కోరగా జస్టిస్ సూర్యకాంత్ అందుకు అంగీకరించారు. అయితే, ఆ విధంగా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సిన అవసరం లేదంటూ 2018లో కమల్‌నాథ్‌కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని రాకేశ్ ద్వివేదీ గుర్తుచేయగా.. డాక్యుమెంట్‌ను అలా వెతుక్కోగలిగేలా రూపొందించడం వల్ల ఏ సమస్యా ఉండదని జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.

**ఇవీ ఆదేశాలు..**

బిహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం జారీ చేసిన ఆరు నిర్దిష్ట ఆదేశాలు..

1)తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రదర్శించాలి. వారిని ఓటరు జాబితాలో ఎందుకు చేర్చలేదో ఆ కారణాన్ని నిర్దిష్టంగా పేర్కొనాలి. ఓటర్ ఐడీకార్డు నంబర్ ద్వారా ఈ సమాచారం తెలుకునేలా ఉండాలి.

2) తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను వెబ్‌సైట్‌లో ప్రచురించిన విషయాన్ని.. బిహార్‌లోని ప్రాంతీయ వార్తాపత్రికల ద్వారా ప్రజలకు ప్రజలకు తెలిసేలా చేయాలి. టీవీ, రేడియో చానళ్లలో వెల్లడించాలి. జిల్లా ఎన్నికల అధికారులకు.. అధికారిక సోషల్ మీడియా ఖాతా ఉంటే దాని ద్వారా కూడా ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి.

3) ఆన్‌లైన్‌లోనే కాక ప్రజలకు మాన్యువల్‌గా కూడా అందుబాటులో ఉండేలా.. ఈ 65 లక్షల ఓటర్ల జాబితాను (తొలగింపునకు కారణాలతో సహా) ప్రతి బూత్ స్థాయి అధికారీ.. తమ తమ బ్లాక్ డెవల్‌పమెంట్/పంచాయతీల్లో నోటీస్ బోర్డుపై అతికించాలి.

4) జాబితాలో తమ పేర్లు లేనివారు ఆధార్ కార్డు ప్రతితో ఫిర్యాదు చేయవచ్చని బహిరంగ నోటీసుల్లో పేర్కొనాలి.

5) ముసాయిదా జాబితాలో లేనివారి పేర్లతో కూడిన సాఫ్ట్‌కాపీని రాష్ట్ర ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఈ మొత్తం జాబితాను బిహార్ సీఈవో వెబ్‌సైట్‌లో ఉంచాలి.

6) వెబ్‌సైట్ జాబితాలో పేర్లను ఎపిక్ (ఓటర్ గుర్తింపు కార్డు) నంబర్ ఆధారంగా వెతుక్కోగలిగేలా ఉండాలి.

**ఓడితే చెడ్డవి.. గెలిస్తే మంచివట!**

రాజకీయ పార్టీలు ఓడిపోయినప్పుడు ఈవీఎంలు చెడ్డవని తిడుతున్నాయని, గెలిచినప్పుడు మాత్రం మంచివే అంటున్నాయని.. తీవ్ర రాజకీయ వైరుధ్యాలున్న వాతావరణంలో తాము పనిచేయాల్సి వస్తోందని.. తాము తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ కోర్టుల్లో సవాల్ చేస్తున్నారని ఈసీ తరపు న్యాయవాది రాకేశ్ ద్వివేదీ కోర్టుకు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ సహా కొన్ని నిర్ణయాలు తీసుకునే అధికారం రాజ్యాంగంలోని 324వ అధికరణం కింద తమకు (ఈసీ) ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించిన సుప్రీం**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భారత ఎన్నికల సంఘం చేస్తున్న దారుణాన్ని తాము తీవ్రంగా ప్రశ్నించామని ఆయన గుర్తుచేశారు. తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాలను బహిర్గతం చేయాలని రాహుల్ డిమాండ్ చేస్తున్నారని.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం అవే ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. పార్లమెంటులో దీనిపై చర్చపెట్టాలంటూ రాహుల్ నేతృత్వంలో తాము అడుగుతుంటే.. స్పీకర్ వాయిదాలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కానీ, సుప్రీంకోర్టు సరైన తీర్పు ఇచ్చిందన్నారు. రాజ్యాంగబద్ధంగా స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల కమిషన్ ప్రలోభాలకు గురైతే తీరని నష్టం జరుగుతుందని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని, దేశంలోని ప్రతి పౌరుడూ ప్రశ్నించాల్సిన అంశమని పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు

న్యూఢిల్లీ : దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు

న్యూఢిల్లీ



భారత్‌ను హెచ్చరిస్తూ పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది. కవ్వింపు చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేస్తూ దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని పాకిస్తాన్‌ను గురువారం భారత్ హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఒక ప్రకటన విడుదలచేశారు. "భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ వినిపిస్తోంది. మరోసారి ఏదైనా కవ్వింపు చర్యలతో దుస్సాహసానికి తెగిస్తే తీవ్రమైన పర్యావసా నాలను చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన సత్తాను మీకు రుచి చూపించింది" అని జైశ్వాల్ అన్నారు. ఇటీవల అమెరికాలో పర్యటించినవేళ ట్రంప్ భేటీ సమయంలో భారత్‌నుద్దేశిస్తూ మునీర్ హెచ్చరిక వ్యాఖ్యలు చేయడం తెల్సిందే. " భారత్ కారణంగా పాకిస్తాన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారితే అణుబాంబు ప్రయోగానికికైనా సిద్ధం. మా దేశం ఇబ్బందుల్లో పడితే సగం ప్రపంచాన్ని మాతోపాటు సమస్యల సుడిగుండంలోకి తీసుకెళ్తాం" అని వ్యాఖ్యానించారు. మునీర్ వ్యాఖ్యలపై ఆనాడే భారత్ ఘాటుగా బదులిచ్చింది. " అణు బెదిరింపులకు భయపడేది లేదు. పాతకాలంనాటి అణుబెదిరింపులు ఆపితే మంచిది. అణ్వాయుధాలు ప్రయోగిస్తామనడం పూర్తి బాధ్యతారాహిత్యం. సైన్యం కనుసన్నల్లో పాలన వెళగబెట్టే పాక్ లాంటి దేశం నుంచి ఇలాంటి అణుబెదిరింపులు రావడం అంతర్జాతీయ సమాజానికి అత్యంత ప్రమాదకరం" అని భారత్ ఆందోళన వ్యక్తంచేసింది.

## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

న్యూఢిల్లీ

'ఓటు చౌర్యం'పై కేంద్ర ప్రభుత్వంతోపాటు.. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)కి వ్యతిరేకంగా గళమెత్తిన కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఈ నెల 17 నుంచి సమర శంఖం పూరించనున్నారు. బిహార్ నుంచి ఆయన 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా తమ యాత్ర కొనసాగుతుందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. "ఓటు చౌర్యం అనేది కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం కాదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, 'ఒక వ్యక్తి-ఒక ఓటు' సూత్రాన్ని కాపాడే నిర్ణయాత్మక సమరం మాది. ఈ సమరంతో ఓటు దొంగల ఓటమి జరగాలి. ప్రజలు విజయం సాధించాలి. రాజ్యాంగం విజయం సాధించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. 17న ప్రారంభం కానున్న ఓటర్ అధికార్ యాత్ర.. సెప్టెంబరు 1న పట్నాలోని గాంధీ మైదానంలో జరిగే మహాసభతో ముగుస్తుంది. ఈ ఉద్యమాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ నేతలు గురువారం 'లోక్‌తంత్ర బచావో మషాల్ మార్చ్', ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 7 వరకు 'ఓట్ చోర్.. గద్దీ చోర్' సభలు.. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 15 వరకు ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కాగా.. గతవారం రాహుల్ గాంధీ బెంగళూరులోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో లక్షకు పైగా ఓట్లు తారుమారయ్యాయంటూ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే..! ఇదే అంశంపై విపక్షాలు పార్లమెంట్‌ను అట్టుడికించాయి. మరోవైపు ఈ అంశంపై రాబర్ట్ వాద్రా తీవ్రంగా స్పందించారు. రాహుల్, ప్రియాంక దేశమంతా తిరిగి, ప్రజలకోసం కష్టపడుతున్నారని, ప్రజలు ఈ పోరాటాన్ని గుర్తించకపోతే.. బీజేపీ తప్పుడు మార్గాల్లో గెలుస్తూనే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, రాహుల్ గాంధీ నైరాశ్యంలో ఉన్నారని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

**'ఓటు చౌర్యం' పదాన్ని వాడొద్దు: ఈసీఐ**

'ఓటు చౌర్యం' అనే పదాన్ని వాడొద్దంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) సూచించింది. "ఎవరైనా రెండుసార్లు ఓటు వేశారనడానికి ఆధారాలుంటే.. ప్రమాణపత్రంతో సమర్పించండి. అంతేకానీ, ఇలాంటి నీచ పదాన్ని వాడొద్దు" అని స్పష్టం చేసింది. 1951 నుంచి 'ఒక వ్యక్తి – ఒక ఓటు' చట్టం అమల్లో ఉందని గుర్తుచేసింది. కోట్ల మంది ఓటర్లను, లక్షల మంది ఎన్నికల సిబ్బందిని 'ఓటు దొంగలు' అని పిలవడం వారి గౌరవంపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించింది.

## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం

న్యూఢిల్లీ



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల పాశవిక దాడికి దీటైన జవాబుగా ఉగ్రస్థావరాలను నేలమట్టంచేస్తూ భారత్ సర్కార్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శ్లాఘించారు. రక్షణరంగంలో స్వావలంబన దిశలో దూసుకెళ్తున్న భారత్‌ను రాష్ట్రపతి మెచ్చుకున్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. కీలకాంశాలు ఆమె మాటల్లోనే..

**మానవీయ పోరాటానికి మచ్చుతునక**

సెలవుల్లో సరదాగా గడిపేందుకు పహల్గాంలోని లోయ ప్రాంతానికి వచ్చిన అమాయకుల ప్రాణాలను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకోవడం అత్యంత అమానవీయం. దీనికి దీటైన జవాబిస్తూ సరిహద్దు వెంట, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారత త్రివిధదళాలు అత్యంత కచ్చిత త్వంతో, సాంకేతిక సామర్థ్యంతో ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశారు. ఉగ్రవాదంపై మానవత్వం చేసిన పోరాటానికి ఆపరేషన్ సిందూర్ ఒక ప్రబల నిదర్శనం. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరులో ఆపరేషన్ సిందూర్ ఒక కీలక ఘట్టంగా నిలిచి పోతుంది. రక్షణరంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' విజయానికి ఆపరేషన్ సిందూర్ కొలమానం.

**అవినీతిని సహించలేని సుపరిపాలన**

ప్రజాస్వామ్య వృక్షానికి అవినీతి, వంచన ఫలాలు కాయొద్దని గాంధీ హెచ్చరించారు. ఆయన ఆదేశా లను శిరసావహిస్తూ దేశం నుంచి అవినీతిని కూకటి వేళ్లతో పెకలించాలి. అవినీతిని సహించలేని సుపరి పాలన కావాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వంటికి స్వదేశీ స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయి. దేశీయ ఉత్ప త్తులను కొందాం, వినియోగిద్దాం అని సంకల్పం తీసుకుందాం.

**కశ్మీర్ రైలుతో పర్యాటకం, వాణిజ్యం పైపైకి**

కశ్మీర్ లోయలో చినాబ్ నదిపై నూతన రైలు వంతెన మన భారతీయ ఇంజనీరింగ్ అద్భుతం. అంజీఖడ్ తీగల వంతెన సైతం కీలకమైంది. చినాబ్ నది మీదుగా కశ్మీర్‌కు తొలిసారిగా నూతన రైళ్ల రాక పోకలు ఆరంభమై కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యం మరింత ఊపందుకుంటోంది. రైళ్లు అక్కడికి కొత్త ఆర్థిక అవకాశాలను మోసుకొస్తాయి. రైల్వే అనుసంధానంతో ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి బాటలు పడుతున్నాయి.

## మొన్న జూరాల, నిన్న మంజీరా..
## నేడు సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్

హైదరాబాద్ : సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్‌లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ? హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉంటుందా ? ఇవాళ సింగూరు డ్యామ్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే ఔఆూం హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని కేటీఆర్ ప్రశ్నించారు. జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే.

## శాంతియుత వాతావరణంలో
## గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లాలో డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లపై నిషేధం**

**జగిత్యాల :** జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిస్థాయిలో నిషేధం అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, సౌండ్ సిస్టంలు పూర్తిస్థాయిలో నిషేధమని ఇట్టి విషయంలో గణేష్ మండప నిర్వహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి మొదలుకొని నిమజ్జనం అంతయు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నరు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా గణేష్ నవరాత్రులు పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పి కోరారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లేదా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# అదిలాబాద్‌లో కుండపోత

**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సాగునీటి జలాశయాలు నిండుకుండలా మారాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం, కౌటాల, బెజ్జూర్, తీర్యాని, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని దహేగాం మండలంలో లోతట్టు గ్రామాలు జలమయం కాగా, కల్వర్టుల పైనుంచి వరద పారుతోంది. ఈ ప్రవాహంతో దహేగాం నుంచి కాగజ్‌నగర్‌కు రాకపోకలు స్తంభించాయి. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం రాంనగర్ బ్రిడ్జి వరద ఉద్ధృతికి పంట పొలాలు నీట మునిగి చిన్న తిమ్మాపూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం తర్ణం వాగు ఉప్పొంగడంతో ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర చంద్రపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు వానాకాలం సీజన్ పంటలకు మొత్తంగా ఊపిరి పోశాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. 25వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరడంతో 2 గేట్లు ఎత్తారు. ప్రాజెక్టు దిగువన 15 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు కుమ్రం భీం ప్రాజెక్టుకు భారీ వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 243 అడుగులు కాగా, 5 గేట్లను ఎత్తివేసి 237.65 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకున్నారు అధికారులు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. భారీ వర్షాల కారణంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సెలవు ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బోథ్, సిరికొండ పాఠశాలలకు జిల్లా ఇంచార్జి విద్యాధికారి కుష్బూ గుప్తా సెలవు ప్రకటించారు.




**వరద ముంపు నుంచి గర్భిణీని కాపాడిన పోలీసులు**

మంచిర్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వరద తీవ్రంగా ఉండడంతో ఓ గర్భిణీనీ, ఆమె కుటుంబ సభ్యులు వాగు దాటించే ప్రయత్నాలు చేశారు. ఇబ్బందులు ఎదురుకావడంతో అక్కడి స్థానిక పోలీసులు తాడు సహయంతో గర్భిణిని వాగు దాటించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది కలిసి తాడు సహాయంతో వాగు దాటి వెళ్లి గర్భిణీని సురక్షితంగా అవతలి ఒడ్డుకు చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమస్యలో ఉన్నామ ని తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి తమకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని గర్భిణీ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సహాయం చేసిన పోలీసులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రజలు సోషల్ మీడియాలోను ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు చేసిన సహాయాన్నీ ప్రశంసిస్తున్నారు

## దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్‌ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్‌ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిందా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్‌ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్‌ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు. ఒక్కసారిగా ఆర్‌ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్‌ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.




























Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com